64

# ఉత్తర ప్రత్యుత్తరముల అవసరత
## (15:14-29)

నేటి లోకంలో గుర్తింపబడిన మహా గొప్ప అవసరత ఉత్తర ప్రత్యుత్తరాలు.[1] "నా మేట్ నాతో సరిగా ఉత్తర ప్రత్యుత్తరాలు జరపడం లేదు" అని వివాహపు జంట చెప్పగా విన్నాను. తమ పిల్లలతో శ్రేష్ఠమైన ఉత్తర ప్రత్యుత్తరాలను కోరుకునే తల్లిదండ్రులను నేనెరుగుదును. తమ్మును పనిలో పెట్టుకున్నవారు ఏమి కోరతారో ఎరుగమని ఫిర్యాదు చేసిన పనివారున్నారు. "మా సంఘ నాయకులు మాతో సరిగా ఉత్తర ప్రత్యుత్తరాలు జరిపితే బాగుండునని" చెప్పే సంఘ సభ్యులుంటారు.

"Communicate" అనే ఆంగ్ల పదం "సమిష్టిగా ఉంచు" అని అర్థమిచ్చే లాటిన్ పదంనుండి వచ్చింది. దీనికి గ్రీకు సమం *koinonia*[2] అనేది. రోమా 15:14-29లో దీని రూపాలు రెండుసార్లు కన్పిస్తాయి (వచనం 26లో "contribution" చందా అనిన్నీ, వచనం 27లో "have shared" పాలివారైయున్నారు అని తర్జుమా చేయ బడ్డాయి). నేడు "communication" అనే పదాన్ని సాధారణంగా మాటలలో పాలు పొందడంగా ఉపయోగిస్తాం. ఫలభరితమైన మాటల ఉత్తర ప్రత్యుత్తరంలో ఆలోచనలు పంచుకొనడం జరుగుతుంది – ఆలోచనలు "సమిష్టిగా" ఉంచుకొనడమైయుంటుంది. ఎదుటి మనిషి ఏమి ఆలోచిస్తున్నది దీనివలననే తెలియబడుతుంది.

"ఆయన అడుగుజాడలలో (15:1-13)" అనే పాఠంతో రోమా పత్రిక యొక్క అసలు సందేశం పూర్తియౌతుంది. మన అవుట్‌లైనులో, మిగిలిన ఉత్తరం కేవలం "ముగించబడుతుంది." ("రోమా పత్రిక అవుట్‌లైన్" పుస్తకంలో వేరొక చోట చూడు.) దీర్ఘమైన పౌలు పత్రికకు తగినట్టుగా, పత్రికలన్నిటిలో యిది దీర్ఘమైన ముగింపైయుంది. ఈ ముగింపు మాటలు ప్రాముఖ్యమైనవి కావంటూ తేలికగా కొట్టివేయకుండ జాగ్రత్తపడదాం. దైవాత్మ ప్రేరేపణచే పౌలు వ్రాసిన దానినుండి నేర్చుకొనడానికి కొంత విషయం ఎలాగైనా ఉంటుంది.

మనం యిప్పుడు చదివే లేఖన భాగాన్ని వ్రాయడంలో, రోములో ఉన్న క్రైస్తవులతో పౌలు కొంత సమయాన్ని పంచుకున్నాడు. తన పాఠకులతో పౌలు సమాచారాన్ని ఎలా అందించాడో చూచినప్పుడు, ఉత్తర ప్రత్యుత్తరాల్లోని నైపుణ్యాన్ని మనం కొంత నేర్చుకోవచ్చు.

## నీ ఆలోచనలను పంచుకో (15:14-19ఎ)

**ఇతరులను మెచ్చుకో**

అధ్యాయం 1లో రోములోనున్న సంఘానికి తన అభిమానాన్ని వ్యక్తం చేశాడు: "మీ విశ్వాసము సర్వలోకమున ప్రచురము చేయబడుచుండుటను బట్టి, మొదట మీ యందరి నిమిత్తము యేసుక్రీస్తుద్వారా నా దేవునికి కృతజ్ఞతాస్తుతులు చెల్లించుచున్నాను" (8 వచనం). ఈ ప్రతిపాదన అనంతరం, ఆ ఆది క్రైస్తవులకు అధ్యాయం వెంట అధ్యాయం పౌలు యొక్క ఉపదేశము, హెచ్చరికలు మనం చూస్తునేయున్నాం. వారి విశ్వాసంచే తాను ఒప్పింపబడలేదన్న తలంపును అది కలిగించ వచ్చునని గుర్తించాడు. ఆ పత్రిక చివరికి వచ్చేసరికి, వారిమీద తనకు ఎక్కువ గౌరవమే ఉన్నట్టు వారికి హామీ యివ్వగోరాడు: "నా సహోదరులారా, మీరు కేవలము మంచివారును, సమస్త జ్ఞానసంపూర్ణులును, ఒకరికి ఒకరు బుద్ధిచెప్ప సమర్థులునైయున్నారని[3] నామట్టుకు నేనును మిమ్మును గూర్చి రూఢిగా నమ్ముచున్నాను" (15:14).[4]

"కేవలం మంచివారును" అనడంలో వారు పాప రహితులని అర్థం కాదు (3:23 చూడు), కాని హృదయపూర్వకంగా మంచివారని భావం. "సమస్త జ్ఞాన సంపూర్ణులు" అనడంలో వారు సమస్తాన్ని ఎరిగినవారని (సర్వజ్ఞులని) అర్థం కాదు, సువార్త యొక్క మూలాధారాలపై స్థిరమైన గ్రహింపు వారికుంది. రోములోని క్రైస్తవులను గూర్చి ఈ వాస్తవాలు పౌలుకు ఎలా తెలుసు? ఆ స్థానిక సంఘములకు ఉన్న జనాభిప్రాయాన్ని అతడెరుగు (1:8; 16:19), మరియు వ్యక్తిగతంగా అక్కడున్న అనేకమంది సభ్యులు అతనికి ఎరుకైనవారే (16:3–15). దీనితోపాటు, ఆత్మనుండి అంతర్ దృష్టి అతడు కలవాడైయున్నాడు.

ఉత్తర ప్రత్యుత్తరాలలో నేర్చుకోవలసిన తొలి పాఠాలలో ఒకటి అభినందనను వ్యక్తపరచడంలోని ప్రాముఖ్యత. సత్కార్యములను గుర్తించకపోవడం సులభం. తన సహోదరులలో ఉన్న సద్గుణాలను పౌలు గుర్తించి వాటిని మెచ్చుకున్నాడు. తన పత్రికలలోని ఎక్కువ పరిచయాలు మెప్పును చేర్చుకున్నాయి. ఇతరులలో ఉన్న సత్ లక్షణాలను మనం తెలిసికోవలసిన అవసరం ఉంది. అప్పుడు, "నేను నిన్ను ప్రేమిస్తున్నాను, నేను నిన్ను అభినందిస్తున్నాను" అని చెప్పవలసియుంది.

"ఇది హేతువు చేసికొని మీకు జ్ఞాపకము చేయవలెననియుండి యెక్కువ ధైర్యము కలిగి సంక్షేపముగా మీకు వ్రాయుచున్నానంటూ" పౌలు కొనసాగించాడు (15:16బి). పౌలు యొక్క గొప్ప రచనలో నిజ స్థితి కంటె తక్కువగా ఎంత అద్భుతంగా మాట్లాడు తున్నాడు: "సంక్షేపముగా మీకు వ్రాయుచున్నాను" అని అంటున్నాడు! ఆ విషయాలలో "ఎక్కువ ధైర్యము కలిగి" వ్రాస్తున్నట్టు పౌలు చెప్పాడు. "యెక్కువ ధైర్యము" అనేది *tolmao* నుండి వచ్చింది, అంటే, "సాహసించి," "తెగించి" అని అర్థం.[5] *Tolmao* అనేది 15:18లో "తెగించు" అని తర్జుమా చేయబడింది.

రోములోని క్రైస్తవులు "సమస్త జ్ఞాన సంపూర్ణులును, ఒకరికి ఒకరు బుద్ధి చెప్ప సమర్థులునైయున్నట్టయితే," పౌలు అంత తెగించి వారికి ఎందుకు వ్రాశాడు? దానికి

అతడు రెండు కారణాలిచ్చాడు. మొదటిది అతడు “[వారికి] జ్ఞాపకము చేయవలెనని” ఉన్నాడు (15:16బి). ప్రాథమిక సత్యాలు తెలిసి ఉండవచ్చును గాని, పౌలు వ్యక్తపరచిన రూపంలో వారు సువార్తను ఎన్నడూ వినకపోయి ఉండవచ్చు:

- మనమందరం పాపులమైయుండి దేవుని కృప యొక్క అవసరత గలవారమై యున్నాం.
- క్రీస్తు మరణము రక్షణను మనకు సాధ్యం చేసింది.
- మనం రక్షింపబడిన పిమ్మట, వేరు విధమైన జీవితం జీవించునట్లు దేవుడు మనలను ఎదురు చూస్తాడు.
- పరలోకమందు మన కొరకు దేవుడు అద్భుతమైనవాటిని భద్రపరచాడు.

ఈ సత్యాలను పౌలు వారికి “జ్ఞాపకం చేస్తూ,” అతడు వారిని తమ గ్రహింపులో నూతనమైన లోతులలోనికి తోడుకొనిపోయాడు.

బైబిలు యొక్క ప్రాథమిక సత్యాలను మాటిమాటికి మనకు జ్ఞాపకం చేయబడ వలసి యుంది. క్రొత్త నిబంధన ప్రకటన మరియు ఉపదేశంలో జ్ఞాపకం చేయబడడ మనేది ప్రాముఖ్యమైన భాగమైయుంది (ఉదాహరణకు, 2 పేతురు 1:12-15; 3:1). సువార్త యొక్క కేంద్ర సత్యాలను గూర్చి తమ శ్రోతలకు జ్ఞాపకం చేయడం విషయంలో ఎన్నడూ క్షమాపణ కోరనక్కరలేదు.[6] మరియు, “ఇదంతా మేము ముందుగానే విన్నాం మాకు కొంత క్రొత్తది కావాలి”[7] అని చెప్పడంలో క్రైస్తవులు దోషులైయుండకూడదు.

బహు ధైర్యంగా వారికి వ్రాయడంలో పౌలుకు గల రెండవ కారణం, అన్యజనులకు అపొస్తలుడుగా అతడు నియమించబడ్డాడు. “దేవునిచేత నాకు అనుగ్రహింపబడిన కృపనుబట్టి, అన్యజనుల నిమిత్తము యేసుక్రీస్తు పరిచారకుడనైతిని”[8] అని అతడన్నాడు (రోమా 15:15, 16ఎ; 1:5; 11:13లను చూడు). అన్యజనుల ప్రపంచానికి రోము రాజకీయ కేంద్రమైయున్నందున, ఆ పట్టణంపై బలమైన ప్రభావం కలిగించుట అతనికి తగియున్నది.

పౌలు అన్యజనులకు తన పరిచర్యను వర్ణించుటలో, యాజకుడు అర్పణను అర్పించు పోలికను ఉపయోగించాడు: “అయినను అన్యజనులు అను అర్పణ పరిశుద్ధాత్మవలన పరిశుద్ధపరచబడి ప్రీతికరమగునట్లు, నేను సువార్త విషయమై యాజక ధర్మము జరిగించుచు”[9] అని అతడంటాడు (15:16బి). పాత నిబంధనలోని యాజకుడు బలులను సిద్ధపరచి అర్పించుటకు పౌలు అన్యజనుల మధ్య అతడు చేసిన సువార్తను పోల్చాడు (రోమా 12:1). అన్యజనులు బాప్తిస్మం పొందినప్పుడు, వారు పరిశుద్ధాత్మను పొందారు (అపొస్తలుల కార్యములు 2:38), వారు పరిశుద్ధపరచబడ్డారు (ప్రత్యేకించబడ్డారు) (రోమా 6:3, 4, 17, 18, 22). ఈ విధంగా, పౌలు యొక్క “అర్పణ” “పరిశుద్ధపరచబడినదై పరిశుద్ధాత్మవలన దేవునికి [ప్రత్యేకపరచబడినదై యుంది].”

దేవునికి నీవు సేవచేయు పరిధి ఏమైయున్నా, చేయవలసిన పనిగా భావింపక, నీ

పరలోకపు తండ్రికి ప్రేమ పూర్వకమైన అర్పణగా సమర్పింప సిద్ధపడు. నీవు క్రైస్తవుడవై నప్పుడు, "రాజులైన యాజక సమూహములో" నీవు భాగమైయుంటావు (1 పేతురు 2:9).

**దేవుని మహిమపరచు**

అన్యజనులను చేరుటలో పౌలు విజయం అతని అతిశయముతో నింపియుండేదే, కాని దేవునికి మహిమ ఆరోపించడానికే అతడెల్లప్పుడు తీర్మానం కలిగియున్నాడు. "కాగా, క్రీస్తుయేసునుబట్టి దేవుని విషయమైన సంగతులలో నాకు అతిశయ[10] కారణము కలదు" అని అతడన్నాడు (రోమా 15:17). వ్యక్తిగతమైన సాధనలయందు అతిశయించడం బైబిలు నిరుత్సాహపరచుతుంది (గలతీయులకు 6:14 చూడు), "దేవుని విషయమైన సంగతులలో అతిశయించుట" ఎల్లవేళల తగినదైయుంటుంది.

పౌలు యిలా కొనసాగించాడు, "క్రీస్తు నా ద్వారా చేయించినవాటిని గూర్చియే గాని మరి దేనినిగూర్చియు మాటలాడతెగింపను" (రోమా 15:18బి). ఒక సాధనయందు మనం విజయం సాధించినట్టయితే, గర్వంతో నింపబడేలా శోధింపబడతాం. ఒక సాధన విలువైనదియు ఉత్తమమైనదియునైనట్టు తలంచితే, ఆ అవకాశాన్ని సామర్థ్యాన్ని కలిగించింది దాన్ని వినియోగించుకొనే వీలు కలిగించింది ప్రభువే అని మనం గ్రహించవలసియుంది. తానేమి చేశాడో పౌలు చెప్పలేదు, కాని తన ద్వారా క్రీస్తువారు ఏమి చేశారో దాన్ని గూర్చి అతడు తెలిపాడు (అపొస్తలుల కార్యములు 14:27తో పోల్చు).

పౌలు ద్వారా క్రీస్తువారు ఏమి జరిగించారు? పౌలు ప్రయాసలు ప్రభువుచే బలపరచబడ్డాయి. అవి "అన్యజనుల విధేయతగా పరిణమించాయి" (రోమా 15:18బి). ఇక్కడ "విధేయత" అనే మాటచేత కొందరు రచయితలు ఆశ్చర్యపడ్డారు. "విశ్వాసము" అనే పదాన్ని పౌలు వాడియుండాలని కనిపెట్టారు. అయినా, రక్షించు విశ్వాసమనేది విధేయతతో కూడిన విశ్వాసమని గ్రహించేవారికి అది ఏ మాత్రము ఆశ్చర్యం కలిగించదు (1:5; 16:25 చూడు).

ఈ "అన్యజనుల విధేయత" "మాటవలనను, క్రియవలనను" రాబట్టబడింది (రోమా 15:18సి). అంటే, పౌలు ఏమి ప్రకటించాడో, ప్రకటించిన ఆ సువార్తను అతడు జీవించినందున ఫలితాలు వచ్చాయి. "నేను ఏమి చెప్పానో, చేశానో దానిచే అన్యజనులు దేవునికి లోబడునట్లు నడిపించునని" NIV అంటుంది.

"క్రియలచేతను, గురుతుల బలముచేతను, మహత్కార్యముల బలముచేతను, పరిశుద్ధాత్మ బలముచేతను" క్రీస్తువారు పౌలును బలపరచారు (19ఎ వచనం).[11] మొదటి శతాబ్దంలో జరిగిన అద్భుతాలు మూడు పేర్లతో ఈ మాటలయందు చేర్చ బడ్డాయి. "శక్తి" (*dunamis* నుండి) "గురుతులు" (*semeion* కు బహువచనం) మరియు మహత్కార్యములు (*teras* యొక్క బహువచనంనుండి). 2 కొరింథీయులకు 12:12లో, "అపొస్తలుని నిజమైన చిహ్నములు." "సూచక క్రియలు [*semeion* కు బహువచనం], అద్భుతములు [*teras* కు బహువచనం], మహత్కార్యములు [*du-*

*namis* నుండి].” “సూచక క్రియలనేవి” జరిగించుతున్న వానితో దేవుడు ఉన్నాడని కనుపరచే గొప్ప కార్యాలు (హెబ్రీయులకు 2:3, 4). మహత్కార్యాలు “అద్భుతాలన బడ్డాయి” చూచేవారికి భయమును ఆశ్చర్యమును కలిగించేవి (మార్కు 2:12 చూడు). మహత్కార్యములు “శక్తులు” అనేవి ప్రభువు యొక్క శక్తిని నొక్కి చెప్పేవైయుంటాయి. W. E. Vine యిలా రాశాడు, “సూచక క్రియ గ్రహింపునకు అప్పీల్ చేయనుద్దేశింప బడింది, ‘అద్భుతము’ ఊహకు అప్పీల్ చేస్తుంది, మహత్కార్యము అనేది మానవాతీత శక్తిని సూచిస్తుంది.”[12]

“పరిశుద్ధాత్మ బలముచేతను” అనే ప్రయోగం, అద్భుతాలు చేయడానికి అతన్ని బలపరచిన మూలాన్ని పౌలు కేవలం గుర్తించడానికి వాడియుండవచ్చు. చేరికయైన ఆలోచనగా అది ఉద్దేశించబడియుండవచ్చు. దైవాత్మ ప్రేరేపణచే పౌలు ప్రకటించడాన్ని అది సూచింపనుద్దేశింపబడియుండవచ్చు. ఈ సాధనాలకు పౌలు తనకై ఏ విధమైన ఘనతను తీసికొనలేదు. వాటిలో ప్రతిదీ దేవుడు అతనియందు కార్యసిద్ధి కలుగజేసిన ఫలితమే.

ఇతరులతో నీవు ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపుతుండగా, నీవు చేశావని చెప్పడంలో తప్పులేదు. అయితే, ఏ విజయమునకైనా దేవునికి మహిమ ఆరోపించడంలో తప్పిపోవద్దు.

## నీ హేతువులను పంచుకో (15:19బి-22)

ఈ పత్రిక యొక్క ఆరంభపు మాటల్లో పౌలు రోములో ఉన్నవారికి చెప్పినదేమనగా “... అనేక పర్యాయములు మీయొద్దకు రానుద్దేశించితిని; గాని యిదివరకు ఆటంకపరచబడి తిని; ఇది మీకు తెలియకుండుట నా కిష్టములేదు” (రోమా 1:13బి). అతడు ఈ పత్రిక యొక్క ముగింపుకు వచ్చేసరికి, తన్ను ఆటంకపరచినదేమో అతడు వివరించాడు. 15:22ను ముందుగా చూడు: “ఈ హేతువుచేతను మీయొద్దకు రాకుండ నాకు అనేక పర్యాయములు ఆటంకము కలిగెను.”

### పౌలు చేసిందేమి

రోమా సామ్రాజ్యంలోని పశ్చిమ భాగానికి అతడు వెళ్లక ముందు తూర్పు వైపున అతడు తన పని ముగించవలసియున్నదనేది పౌలు యొక్క ప్రాథమిక హేతువైయుంది. ఎట్టకేలకు, తన పనిని పూర్తి చేసినట్టు అతడు భావించాడు. “యెరూషలేము మొదలుకొని[13] చుట్టుపట్లనున్న ప్రదేశములందు ఇల్లూరికు[14] ప్రాంతమువరకు క్రీస్తు సువార్తను పూర్ణముగా ప్రకటించియున్నాను” (19బి వచనం). అడ్రియాటిక్ సముద్ర తీరపు రోమా రాష్ట్రము ఇల్లూరికు అనేది మాసిదోనియకు ఉత్తరపు సరిహద్దయి ఉంది (దేశ పటాన్ని చూడు) దల్మతియ ప్రాంతాన్ని కూడ అది కలుపుతుంది (2 తిమోతి 4:10 చూడు). ఇల్లూరికులో పౌలు ప్రకటించినట్లు అపొస్తలుల కార్యాల్లో రికార్డు చేయబడలేదు. అపొస్తలుల కార్యాలకు గ్రంథకర్తయైన లూకా పౌలు పనిలో ఆయా భాగాలను ఎన్నిక చేసికొన్నట్టు గుర్తుంచుకోవాలి. ఈలాటి ప్రయాస అపొస్తలుల

కార్యములు 20:1, 2లోని పదజాలంతో సరిపోతుంది. "ఇల్లూరికు ప్రాంతంవరకు" అంటే "ఇల్లూరికు సరిహద్దువరకు" అని దాని అర్థం కావచ్చు. "ఈ ప్రాంతమంతా నేను సువార్త ప్రకటించానని" పౌలు అర్థమై ఉండవచ్చు. మన భాషలో చెప్పాలంటే "హిమాలయాలనుండి కన్యాకుమారివరకు నేను ప్రసంగించాను" అన్నట్టు.[15]

ఈ ప్రాంతమంతటిలో "సువార్త పూర్తిగా ప్రకటించానంటే" పౌలు అర్థమేమి? ప్రతి రాష్ట్రంలో ఉన్న ప్రతి పురుషునికి, స్త్రీకి, బాలునికి, బాలికకు ప్రకటించానని అతని అర్థం కాదు. ఆయా ప్రాంతాలలోని అధిక జనాభా గల కేంద్రాల్లో ప్రసంగించుట ద్వారా స్థానిక సంఘాలను స్థాపించానని అతని అర్థమైయుంది. అక్కడనుండి చిన్న నగరాల్లోనికిని, గ్రామాల్లోనికిని సువార్తికులను పంపే పని స్థానిక సంఘాలకు నియమించాడు.

ఈ విధంగా, తానేమి చేస్తున్నాడో పౌలు దాన్ని పంచుకొంటున్నాడు. ఉత్తర ప్రత్యుత్తరాలలో యిది యొక ప్రాముఖ్యమైన విషయమైయుంది. ఈ క్రింది దృశ్యం కొందరికి పరిచయమైయుంటుంది.[16]

> తల్లి: "నీ వెక్కడికి వెళ్లావ్?"
> నవ యువకుడు: "బయటికి."
> తల్లి: "నీవు ఏమి చేశావ్?"
> నవ యువకుడు: "ఏమి చేయలేదు."

అది ఉత్తర ప్రత్యుత్తరం కాదు.

### పౌలు దాన్ని ఎందుకు చేశాడు

ఉత్తర ప్రత్యుత్తరాలు లోతుగా వెళ్లుతుండగా, మనం చేసింది మాత్రమే గాక, మనం అలా ఎందుకు చేశామో కూడ చేర్చబడుతుంది. వ్యక్తిగతమైన తన "మిషన్ పద్ధతికి" వచనాలు 20, 21ల్లో పౌలు అంతర్ దృష్టినిచ్చాడు:

> నేనైతే మరియొకని పునాదిమీద కట్టకుండు నిమిత్తము "ఆయననుగూర్చిన సమాచారమెవరికి తెలియజేయబడలేదో వారు చూతురనియు, విననివారు గ్రహింతురనియు" వ్రాయబడిన ప్రకారము క్రీస్తు నామమెరుగని చోట్లను సువార్తను ప్రకటింపవలెనని మిక్కిలి ఆశగలవాడనైయుండి[17] ఆలాగున ప్రకటించితిని.

సువార్తను ప్రకటించుటలోను, అంతకు ముందున్నవాటితో పని చేయడం కంటెను నూతన స్థానిక సంఘాలు స్థాపించడంలోను త్రోవ తీయు వ్యక్తిగా ఉండడం పౌలు గురియైయుంది. వన్నెకెక్కిన TV సిరీస్ విధానాన్ని అనుసరించడానికి బదులు, యింతకు ముందు సువార్తికుడు వెళ్లని చోట్లకు పోవడమనేది పౌలు ధైర్యముతో కూడిన అత్యాశయైయుంది.[18] రోమా పత్రికలో పాత నిబంధననుండి తాను కోట్ చేసిన లేఖన భాగం యెషయా 52:15. యెషయా 52 శ్రమపడుతున్న సేవకుని కీర్తన. శ్రమపడుతున్న సేవకుడు (క్రీస్తు) యొక్క హెచ్చింపబడిన స్థితిని చూచి జనములు

రాజులు ఆశ్చర్యపోవడాన్ని వచనం 15 ఎదురు చూస్తుంది. "ఆయనను గూర్చిన సమాచారమెవరికి తెలియజేయబడలేదో," "ఎవరు వినలేదో" వారికి ఈ శుభవార్తను తీసికొనిపోవడం పౌలు గురియని వర్ణించే ఈ మాటలు తగినవైయుంటాయి.

ప్రతి సువార్తికుడు తన పని విధానాన్నే అనుసరించాలని పౌలు సలహా యివ్వడం లేదు. ఆయా ప్రజలకు దేవుడు ప్రసాదించిన ఆయా వరములున్నాయి (రోమా 12:4–6ఎ చూడు). 1 కొరింథీయులకు 3:6లో తన పని యితరుల పనికి ఎలా వ్యత్యాస మయ్యిందో ఒక వ్యవసాయ రంగపు అలంకారాన్ని పౌలు ఉపయోగించాడు. కొరింథులో అతడు విత్తనాలను నాటాడు, అపొల్లో దానికి నీరు పోశాడు. అదే అధ్యాయం వచనం 10లో అతడు శిల్పకారుని పోలికను వినియోగించాడు. అది రోమా 15:20లో ఉపయోగించిందే: "నేను నేర్పరియైన శిల్పకారునివలె పునాది వేసితిని మరియొకడు దానిమీద కట్టుచున్నాడు." స్థాపింపబడిన స్థానిక సంఘాల్లో పని చేసి వాటిని ఆత్మ సంబంధంగాను, సంఖ్యాపరంగాను పెంచడానికి పనికి వస్తారు. ఏదియేమైనప్పటికిని, నూతన దిగ్మండలముపై తమ దృష్టిని నిలిపి నూతన పొలములలో రాజ్యపు విత్తనాలు నాటే "పౌలులు" మనకు యింకను అవసరమైయున్నారు. ఏభై సంవత్సరాల క్రిందట Reuel Lemmons యిలా రాశాడు, "స్థాపింపబడిన స్థిరపరచబడిన స్థానిక సంఘాలలో పని చేసే 10,000 తమ సామగ్రిని సర్దుకొని సువార్త ఎరుగని స్థలాలలోనికి వెళ్లితే, దేవదూతలు ఎంతగా ఆనందిస్తారో!"[19]

"ఈ హేతువుచేతను మీ యొద్దకు రాకుండ నాకు అనేక పర్యాయములు ఆటంకము కలిగెను" అని పౌలు వివరించాడు (22 వచనం) – అంటే, తాను వెళ్లవలెనని ప్రభువు కోరుకున్న నూతన ప్రాంతాలు ఎల్లప్పుడు ఉన్నాయి. మనం చేసేది మనం ఎందుకు చేస్తున్నామో వివరించడంవలన ఉత్తర ప్రత్యుత్తరాల సమస్య పరిష్కారము కాదు, కాని అది సహాయపడుతుంది.

## నీ ఏర్పాట్లను పంచుకో (15:23-29)

తాను ఏమి జరిగించాడో, ఎందుకు అలా చేశాడో పంచుకున్న మీదట, తాను ఏమి సంకల్పించుకున్నాడో, అందులో తన పాఠకులు ఎలా చేర్చబడ్డారో పౌలు వారితో పంచుకున్నాడు, "ఇప్పుడైతే ఈ ప్రదేశములలో నేనిక సంచరింపవలసిన భాగము లేదు గనుక" (23ఎ వచనం). "ఈ ప్రదేశములలో" అంటే యెరూషలేమునుండి ఇల్లూరికువరకు గల భూభాగాన్ని సూచిస్తుంది. తాను యికను ప్రకటించవలసిన స్థలమే లేదని గాని, ఆ ప్రాంతాలలో సువార్త వినవలసినవారు యికను లేరని పౌలు అర్థం కాదు. మధ్యధరా ప్రపంచపు తూర్పు భాగంలో తన వింతైన పరిచర్యను నెరవేర్చాడని కేవలం అతడు చెప్పనుద్దేశించాడు.

### రోము వెళ్లాలనే అపేక్ష

తమ్మును దర్శించాలనే తన అపేక్షను గూర్చి పౌలు తన పాఠకులకు తెలిపాడు. "అనేక సంవత్సరములనుండి[20] మీయొద్దకు రావలెనని మిక్కిలి అపేక్షకలిగి" (23బి

వచనం). "మీ అవలి ప్రదేశములలో కూడ సువార్త ప్రకటించునట్లుగా" ఆశ కలిగియుండు నట్లు ముందుగా అతడు కొరింథీయులకు తెలిపాడు (2 కొరింథీయులు 10:16). ఎఫెసులో ఉండగా, "... తాను రోమా కూడ చూడవలెనని అనుకొనెను" (అపొస్తలుల కార్యములు 19:21). ఇప్పుడు, ఎట్టకేలకు, పశ్చిమమునకు ప్రయాణం చేయాలని నిశ్చయమైన ఏర్పాటును చేసికొంటున్నాడు. "నేను స్పెయిన్ దేశమునకు వెళ్లునప్పుడు మార్గములో మిమ్మును చూచి, మొదట నీ సహవాసమువలన కొంతమట్టుకు సంతృప్తి పొంది, మీ చేత అక్కడికి సాగనంపబడవలెనని నిరీక్షించుచున్నాను" అని అతడన్నాడు (రోమా 15:24).

స్పెయిన్ దేశానికి వెళ్లాలని పౌలుకు ప్లాను ఉంది, కాని దానికి ముందు రోములో సందర్శనం కొరకు ఆగాలని అతడు మొదట కోరుకున్నాడు. సిరియాలోని అంతియొకయ తన ప్రయాణాలకు ఆధారంగా చేసికొన్నాడు (అపొస్తలుల కార్యములు 13:1–3; 14:26–28), కాని పశ్చిమ మధ్యధరా లోకానికి అంతియొకయ బహు దూరంగా ఉంది. పశ్చిమ ప్రాంతాలలో తన సువార్తకు రోమును ఆధారం చేసికోవాలని పౌలు ఉద్దేశించినట్టు ఎక్కువమంది రచయితలు నమ్ముతారు.

రోములోని సంఘము బహుగా స్థాపింపబడినదై దాని విశ్వాసాన్ని బట్టి సార్వత్రికంగా తెలియబడినదైయుంది (రోమా 1:8). "మరియొకని పునాదుల మీద కట్టాలనే మనస్సు" పౌలుకు లేనందున (15:20), అతడు రోములో నిలిచిపోడానికి ప్లాన్ చేయలేదు, మార్గంలో "వెళ్లుతూ" క్రైస్తవులను దర్శించాలనే కోరిక కలిగియున్నాడు. అంటే కేవలం ఒక రాత్రి మాత్రమే రోములో అతడు గడుపుతాడని దాని అర్థం కాదు. కొంత కాలం తన సహోదర సహోదరీల సహవాసంలో తాను గడపాలనుకున్నాడు. వారికి ఏదైనా కృపావరాన్ని యివ్వాలనుకున్నాడు, వారి విశ్వాసంవలన బలపరచగోరాడు (1:11, 12) – ఆ తరువాతనే ప్రయాణం కొనసాగించేది!

రోములో ఉన్న క్రైస్తవులవలన స్పెయిన్ దేశానికి వెళ్లడానికి సాగనంపబడతాడని నిరీక్షించాడు. "నా మార్గమందు సహాయపడబడాలని" అనేది *propempo,* అంటే, "సాగనంపబడడం," "ముందుగా పంపుట" (*pro* ["ముందు"] మరియు *pempo* ["పంపుట"]). *Propempo* అనేదానికి ప్రత్యేక అర్థముంది:

> క్రియ ... మిషినెరీలను తమ మార్గములో పంపుట అనే సంకేతిక పదంగా మారింది. శుభాకాంక్షలు, ... మరియు ప్రార్థనలకంటెను అధికమనే అర్థం నిశ్చయమైనది. అనేక సందర్భాల్లో, డబ్బుతోను ఆహార వస్తువులతోను, కనీసం మార్గంలో కొంత భాగం కొన్నిసార్లు తోడుగా పోవడం అనేవాటితో కూడియుంటుంది.[21]

"ఆహారముతోను, డబ్బుతోను సహాయపడి సహచరులను ఏర్పాటు చేయడం, ప్రయాణానికి అవసరమైనదాన్ని యిచ్చి ... ఒకని మార్గంలో పంపుట" అని *propempo*ను గ్రీకు నిఘంటువు నిర్వచిస్తుంది.[22]

**యెరూషలేమునకు అవసరమైన ప్రయాణం**

పౌలు కొరింథునుండి వ్రాస్తున్నాడు, ఇటలీనుండి అడ్రియాటిక్ సముద్రం అడ్డంగా నిలిచింది. రోమును చూడాలని అతనికి బలీయమైన కోర్కె ఉన్నందున, “అక్కడ నీ పని ముగించిన తరువాత, నీవు యిక్కడికి ఎందుకు రాలేదు?” అని అతడ్ని అడిగారేమో (తన ఉత్తరం వచ్చి చేరే దానికంటే ఎక్కువ సమయం పౌలు వెళ్లడానికి పట్టియుండేది కాదు). అయినా, రోము వెళ్లడానికి మారుగా, వెంటనే రోముకు వ్యతిరేకమైన దిశకు – యెరూషలేముకు – తూర్పు దిశకు – వెళ్లవలసియుంది. అది అతని ప్రయాణానికి యింకొక వెయ్యి మైళ్లు చేర్చుతుంది. తాను ఏమి చేయనైయున్నాడో, అది ఎందుకు చేయనైయున్నాడో పౌలు వివరించగోరాడు: “అయితే యిప్పుడు పరిశుద్ధులకొరకు పరిచర్య చేయుచు యెరూషలేమునకు వెళ్లుచున్నాను. ఏలయనగా యెరూషలేములో ఉన్న పరిశుద్ధులలో బీదలైనవారి నిమిత్తము మాసిదోనియవారును అకయవారును కొంత సొమ్ము చందావేయ[24] నిష్టపడిరి” (15:25, 26).

పౌలు యొక్క రెండు, మూడు సువార్త ప్రయాణ కాలాల్లో, యెరూషలేమునకు కొనిపోవడానికి సొమ్ము పోగుచేస్తున్నాడు. సంవత్సరాల క్రిందట, అంతియొకయలోని శిష్యుల యొద్దనుండి చందా యూదయలోని పెద్దల యొద్దకు తీసికొని పోవడంలో అతడు సహాయపడ్డాడు (అపొస్తలుల కార్యములు 11:27–30; 12:25). ఇప్పుడు, “యెరూషలేములోని పేదలైన పరిశుద్ధులకొరకు” చందాను తీసికొని పోతున్నాడు. యెరూషలేము పట్టణం ఐశ్వర్యానికి పేరుమోసింది కాదు. మరియు అక్కడ నివసించిన క్రైస్తవులు సగటు పౌరులకంటే పేదవారైయుండవచ్చు.[25] “ఒకడు యెరూషలేములో జీవించినట్టయితే, క్రైస్తవుడైయుండడం పేదవాడైయుండడమనేవి కలిసి పయనించాయి.”[26]

యెరూషలేములోని బీదలైన పరిశుద్ధులకు చందా పోగుచేయడం అనే ఆలోచన ఎక్కడ, ఎప్పుడు, ఎలా ఆరంభమయ్యిందో మనకు తెలియదు. యాకోబు, పేతురు, యోహానులను పౌలు బర్నబాలు కలిసికొన్నప్పుడు ఆ బీజం నాటబడిందా? “పేదలను జ్ఞాపకం చేసికోమని” యెరూషలేములోని నాయకులు పౌలు, బర్నబాలను అడిగారు. “ఆలాగు చేయుటకు నేను ఆసక్తి కలిగియుంటిని” అని పౌలు వ్రాశాడు (గలతీయులకు 2:10). యూదుల్లోనుండి క్రైస్తవులైనవారికిని, అన్యజనులలోనుండి క్రైస్తవులైనవారికిని మధ్య సత్ సంబంధాలు పెంపొందాలనే ఉద్దేశంతో పౌలు ఈ పనికి పూనుకున్నాడా? ఏలాగైనా, ఈ కార్యం గర్భం దాల్చింది, పరిశుద్ధాత్మ యిందులో పని కలిగియున్నట్టు మనం నమ్మిక కలిగియుండవచ్చు.

ఈ చందాను గూర్చి మనకు తెలిసింది 1 కొరింథీయులకు 16:1–4 మరియు 2 కొరింథీయులకు 8:1–9:15, ప్రస్తుతపు లేఖన భాగమునుండి మనం సమాచారాన్ని సేకరించవచ్చు. పౌలు యొక్క రెండవ సువార్త ప్రయాణంలో, డబ్బును పోగు చేయునట్లు అతడు సంఘాలను ప్రోత్సహించాడు. అతని మూడవ సువార్త ప్రయాణంలో (దాదాపు యిప్పుడు అది ముగిసినట్టే), అతడు డబ్బును జమ చేశాడు. రోమా 15:26లో అతడు ప్రత్యేకించి మాసిదోనియా, అకయ రాష్ట్రాలనుండి జమ చేయబడిన డబ్బును గూర్చి ప్రస్తావించాడు.[27] ఎందుకంటే అవి అతని చివరిగా పాటుపడిన పొలాలైయున్నాయి. ఈ

కార్యక్రమంలో గలతీయ సంఘాలు కూడ చిక్కుబడినట్లున్నాయి (1 కొరింథీయులకు 16:1 చూడు), మరియు ఆసియాలోని క్రైస్తవులకు సహా యిందులో పాలు ఉండి యుండవచ్చు (అపొస్తలుల కార్యములు 20:4[28]).

"యెరూషలేములో ఉన్న పరిశుద్ధులలో బీదలైనవారి నిమిత్తము మాసిదోనియవారును అకయవారును కొంత సొమ్ము చందావేయనిష్టపడిరి" అని అన్న తరువాత (రోమా 15:26), "అవును వారిష్టపడి దానిని చేసిరి; వారు వీరికి ఋణస్థులు" అని పౌలు చెప్పాడు (27ఎ వచనం). అన్యజనులలోనుండి క్రైస్తవులైనవారు యూదులలోనుండి క్రైస్తవులైనవారికి ఋణపడియుండిరి. అది ఎలా జరిగియుంటుంది? "ఎట్లనగా అన్యజనులు వీరి ఆత్మ సంబంధమైన విషయములలో[29] పాలివారైయున్నారు గనుక శరీర సంబంధమైన విషయములలో వీరికి సహాయము చేయ బద్ధులైయున్నారు" అని పౌలు వివరించాడు (27బి వచనం). సువార్త తొలిగా యూదులకు ప్రకటింపబడింది (అపొస్తలుల కార్యములు 2:5, 14-36). అన్యజనులలో సువార్తను ప్రకటించినవారు యూదులలోనుండి వచ్చిన సువార్తికులే. వీరిలో పేతురు (అపొస్తలుల కార్యములు 10:1-11:18), పౌలులున్నారు. పౌలు రీజనింగ్ ఏమంటే, ఆత్మ సంబంధమైన తమ దీవెనలు యూదులు అన్యజనులతో పంచుకొనగా, తమ భౌతికమైన దీవెనలను అన్యజనులు యూదులతో పంచుకొనడం తగినదేయని.

అన్యజనులలోనుండి క్రైస్తవులైనవారు చేయడానికి యిష్టపడిన కార్యమే ఈ చందా యివ్వడమనేది అని పౌలు సూచించాడు ("కొంత సొమ్ము చందావేయ నిష్టపడిరి"). అంతేగాక వారు దాని విషయంలో పూటపడియున్నారు (వారు "ఋణస్థులైయుండిరి"). ఒకే విషయం రుణమైయుండి, అదే సమయంలో అది చేయగోరునదై ఎలా ఉంటుంది? తల్లిదండ్రులైయుండడమనే ఉదాహరణను Douglas J. Moo సూచించాడు.[30] తండ్రిగా నా బిడ్డలయెడల శ్రద్ధ చూపడమనేది దైవికంగా అనుగ్రహించిన బాధ్యతయైయుంటుంది; కాని, వారిపై నాకున్న ప్రేమనుబట్టి, నా బాధ్యతను నెరవేర్చడంలో నాకు ఆనంద ముంటుంది (అది చేయడానికి నేను "యిష్టపడతాను").

ముందు కొన్ని వచనాల్లో యూదులు అన్యజనులు ఒకరినొకరు అంగీకరించుడని పౌలు చెప్పిన మాటల వెలుగులో రోమా 15:26, 27ను చదువు (7-13 వచనాలు). యెరూషలేముకు ఉపకార ద్రవ్యాన్ని తీసికొనిపోవడం మానవ బాధను తొలిగించడానికి మాత్రమే కాదు. యూదులు మరియు అన్యజనులైన క్రైస్తవుల మధ్య సహవాస సంబంధాన్ని పెంచాలనుకున్నాడు. సంఘంలోని ఆ రెండు గుంపుల మధ్య ప్రేమ అటు యిటు ప్రవహించాలని అతడు కోరాడు (2 కొరింథీయులకు 9:12-14 చూడు).

## స్పెయిన్ దేశానికి పోవాలనే ప్రతిపాదన

రోములోని సహోదరులను ఎంతగా చూడాలని పౌలు కోరుకున్నాడో, యెరూషలేమునందున్న యూదులలోనుండి క్రైస్తవులైనవారికి స్వయంగా ఆ ఉపకార ధనాన్ని చేర్చడం అనేది అంత ప్రాముఖ్యంగా పౌలు ఎంచాడు. అది ముగించిన పిమ్మట రోముకు వెళ్లడానికి నిరాటంకంగా భావిస్తాడు. "ఈ పనిని ముగించి యీ ఫలమును

వారికప్పగించి,[31] నేను మీ పట్టణము మీదుగా స్పెయినునకు ప్రయాణము చేతును" అని అతడన్నాడు (రోమా 15:28).

యెరూషలేమునకు వెళ్లుతున్న ఈ ప్రయాణములో పౌలుతో పలువురు ఉన్నట్టు అపొస్తలుల కార్యములు 20:4నుండి మనం నేర్చుకుంటాం. (వారు చందా యిచ్చిన సంఘముల ప్రతినిధులేమో [2 కొరింథీయులకు 8:23]ను చూడు.) ఆ ఉపకార ద్రవ్యాన్ని వారితో పంపి పౌలు ఎందుకు రోముకు వెళ్లకూడదు? "ఈ పనిని ముగించి యీ ఫలమును వారికి అప్పగించి (ముద్రవేసి)" అనే మాటల్లో ఆ ప్రశ్నకు జవాబుంది. (నేను ఈ మాటలు చదివేటప్పుడు, Norman and Katheryn Martin అనే నా స్నేహితులను గూర్చి నేను ఆలోచించాను. వారికి పెద్ద తోట ఉంది. వారు ప్రతి వసంత కాలంలో పండిస్తారు. పండ్లు, కూరగాయలు కూజాల్లో సీల్ చేసేవరకు, వారి పని ముగియలేదు.) ఆ చందాకు వ్యక్తిగతంగా[32] తాను "ముద్రవేయడం" ప్రాముఖ్యమైనట్టు పౌలు తలంచాడు. ఆ ద్రవ్యం సరియైన చేతులకు వెళ్లేలా చూడడం యిచ్చినవారి పట్ల తన బాధ్యతగా పౌలు చూచాడు (2 కొరింథీయులకు 8:19, 20 చూడు). పైగా, యెరూషలేము సంఘపు నాయకులలో కొందరితో తనకు గల సంబంధం (యాకోబులాంటివారితో [గలతీయులకు 1:19; 2:9; అపొస్తలుల కార్యములు 21:18]) ఆ కానుకను యూదులలోనుండి క్రైస్తవులైనవారు అంగీకరించేలా సహాయపడవచ్చు.

అన్యజనుల "ప్రేమ కానుక" యూదులకు "ముద్ర వేయబడినప్పుడు," "రోము మార్గం గుండా స్పెయినుకు వెళ్లాలని" పౌలు ప్లాన్ చేశాడు[33] స్పెయిన్ "పశ్చిమముననున్న ప్రాచీన రోమా రాష్ట్రమైయుండి, రోమా నాగరికతకు ఆ ప్రాంతంలో కోటవంటిదైయుంది."[34] (పాత నిబంధనలో "తర్షీషు" అని చెప్పబడిన భాగమదేయని కొందరు తలంచుతారు.[35]) పౌలు ప్లాను ఎంత పెద్దదో మనం గ్రహించడం కష్టం. కొరింథునుండి యెరూషలేముకు 800 కంటే ఎక్కువ మైళ్లు దూరముంటుంది. యెరూషలేమునుండి రోముకు 1500 మైళ్ల దూరం; అక్కడనుండి స్పెయినుకు మరో 700 మైళ్లు. పౌలు రమారమి 3000 మైళ్ల ప్రయాణాన్ని లెక్క చెప్పుతున్నాడు. ప్రాచీన కాలపు ప్రయాణాల్లో ఎన్ని అనిశ్చయతలు, ఎన్ని ఆటంకాలు ఉంటాయో యోచించు. అతడు ప్రతిపాదించిన ప్రయాణ పథకం ఆశ్చర్యంగా ఉంది! అయినా పౌలు లోనణిగిన శక్తి మీద దృష్టి నిలిపెనే గాని సమస్యల మీద కాదు.

> ఎల్లప్పుడు దూర ప్రాంతాలచే [పౌలు] వెంటాడబడినట్టు చెప్పబడింది. లంగరులో ఉన్న ఓడను అతడు ఎన్నడూ చూడలేదు. కాని అతడు సముద్రాన్ని దాటి సువార్తను తీసికొని వెళ్లడానికి దాన్ని ఎక్కుతాడు. దూరంగా నీలిరంగులోని పర్వత శ్రేణిని అతడు ఎన్నడూ చూడలేదు, కాని వాటిని దాటాలని అతడు కోరతాడు, ఎన్నడూ వినని మనుష్యులకు సిలువ గాథను కొనిపోవగోరాడు. ఈ సమయంలో పౌలు స్పెయిన్ ఆలోచనలచేత వెంటాడబడ్డాడు.[36]

రోమా సామ్రాజ్యంలో స్పెయిన్ దేశస్థులు బహు పలుకుబడిగలవారైయున్నారు.

సువార్త చేరవలసిన ప్రాముఖ్యమైన ప్రాంతం స్పెయిను. సామ్రాజ్యం విస్తరింప కొనసాగేటప్పుడు సువార్తకు అది ఆధారమైన చోటైయుండగలదు. "మిషినెరీ సువార్త దండయాత్రలో రాజ కార్య దురంధరుడుగా వెంటాడాడు. రోముకును, స్పెయినుకును ప్రయాణం చేసే అతని ప్లాన్స్ సామ్రాజ్య కామన్‌వెల్త్‌ను సామ్రాజ్య విశ్వాసంతో పోటీ చేయాలన్నట్టు కన్పిస్తుంది"[37] అని Merrill C. Tenny అన్నాడు.

అయినా, పౌలు మొదట రోముకు వెళ్లాలని ఎదురు చూచాడు. "నేను మీ యొద్దకు వచ్చునప్పుడు, క్రీస్తు యొక్క[38] ఆశీర్వాద సంపూర్ణముతో[39] వత్తునని యెరుగుదును" అని అతడు అక్కడున్న క్రైస్తవులకు తెలిపాడు (రోమా 15:29). వారు కలిసి గడిపే కాలాన్ని ప్రభువు దీవిస్తారని అతడు నమ్మాడు (1:11, 12 చూడు). ఈ విధంగా, తన ప్లాన్స్‌ను, తన సహోదర సహోదరీలను చూడాలనే అతని అపేక్షను పౌలు వారికి తెలిపాడు.

## ముగింపు

అధ్యాయం 15 చివరి నాలుగు వచనాలను మనం స్టడీ చేసేటప్పుడు పౌలు ప్రయాణపు వివరాలను గూర్చి మనం మాట్లాడుకొందాం. ఈ పాఠంలో ఎక్కువ భాగం పౌలు ప్రయాణపు ప్లానుకు కేటాయించబడింది. కాని రోములో ఉన్న క్రైస్తవులతో ఉత్తర ప్రత్యుత్తరాలు జరిపే అతని కోర్కెచే నీవు యింప్రెస్ చేయబడ్డావని నేను నిరీక్షిస్తున్నాను. తాను ఏమి సాధించగోరాడో, అతని ఉత్తర ప్రత్యుత్తరం అది సాధించిందా? మనకు తెలియదు. మంచి ప్రత్యుత్తరాలను మంచిగా "స్వీకరించేవారు," మంచిగా "పంపేవారు" అవసరం – కాని పౌలు కనీసం ప్రయత్నించాడు. అతడు ఇటలీకి చేరుకున్నప్పుడు రోములోని క్రైస్తవులు అతనిని బాగుగా ఆహ్వానించినట్టు మనకు తెలుసు (అపొస్తలుల కార్యములు 28:14, 15).

సమాజంలో, కుటుంబాల్లో, వివాహాల్లో, సంఘంలో శ్రేష్ఠమైన ప్రత్యుత్తరాలు బహుగా అవసరమైయున్నాయి. "మనకు యిక్కడ ఉన్నది ఉత్తర ప్రత్యుత్తరాలు జరపడంలో తప్పిపోవడమేనని" పరిహసించే చెరసాల అధికారి అన్నాడు – *Cool Hand Luke*లో. మీ సంబంధాలలో సమస్యలు ఎదురైనప్పుడు, అది "ఉత్తర ప్రత్యుత్తరాలు లోపించిన" ఫలితం కాకుండా చూచుకో!

## సువార్తికులకు, ఉపదేశకులకు నోట్సు

"ఉత్తర ప్రత్యుత్తరాల కళ" అనే వేరొక పేరు దీనికి పెట్టవచ్చు. "పౌలు ముగింపు మాటలు," లేక "పౌలు ప్రయాణపు ఏర్పాట్లు" అని అనేక మంది రచయితలు దీన్ని పిలుస్తారు. సాధారణమైన విధానాన్ని నీవు కోరవచ్చు.

ఈ పాఠాన్ని, " 'జవాబు పొందని ప్రార్థనలు'?" అనేదాన్ని కలపవచ్చు. అలాగైతే, నీవు మూడు విభజనలను ఉపయోగించవచ్చు: ఉద్దేశం బయలుపరచడం (14–22 వచనాలు); ఏర్పాట్లను తెలపడం (23–29 వచనాలు); ప్రార్థనలకొరకు విన్నపం (30–33 వచనాలు).

John R. W. Stott పౌలు పరిచర్యకు ఈ మూల వాక్యాన్ని వాడాడు: అతని యాజకత్వపు పరిచర్య (16, 17 వచనాలు), అతని శక్తివంతమైన పరిచర్య (18, 19ఎ వచనాలు), అతని త్రోవ తీయు పరిచర్య (19బి–22 వచనాలు).[40]

---

సూచనలు

[1]నీవు నివసిస్తున్న ప్రాంతాన్ని తగినట్టుగా ఈ భాగాన్ని ఉపయోగించు. [2]*Koinonia* యొక్క క్రియా రూపాన్ని KJV సాధారణంగా "communicate" అనే పదంతోను, NASB తరచుగా "share" అనే పదంతోను తర్జుమా చేస్తాయి. [3]"Admonish" *noutheto* నుండి, ప్రాథమికంగా దాని అర్థం "మనస్సులో పెట్టుట" (*nous* ["మనస్సు"] *tithemi* ["పెట్టు"]). (W. E. Vine, Merrill F. Unger, and William White, Jr., *Vine's Complete Expository Dictionary of Old and New Testament Words* [Nashville: Thomas Nelson Publishers, 1985], 13.) దేవుడు ఏమి చెప్పాడో దాని విషయమై మనుష్యులకు జ్ఞాపకం చేయడానికి యిది వాడబడుతుంది. [4]ఈ మన జీవితం యొక్క వర్ణనగా ఈ పదాలు వాడబడితే మనం అత్యధికంగా సంతోషించువారమైయుంటాం: "సమస్త జ్ఞాన సంపూర్ణులును, ఒకరికి ఒకరు బుద్ధిచెప్ప సమర్థులునై యున్నారు." [5]G. Fitzer, *"tolmaō,"* in Geoffrey W. Bromiley, *Theological Dictionary of the New Testament,* ed. Gerhard Kittel and Gerhard Friedrich, trans. Geoffrey W. Bromiley, abr. (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1985), 1183-84. [6]జ్ఞాపకం చేయడమనేది ప్రకటించేవారికి ప్రాముఖ్యంగాను విషయాలు పట్టింపుగాను ఉండాలి … అయితే ఒకే విషయాన్ని ఒకే విధంగా మాటిమాటికి అనకుండ జాగ్రత్త పడాలి. [7]అపొస్తలుల కార్యములు 17:21; 2 తిమోతి 4:3 చూడు. [8]"Minister" అనే పదానికి మామూలు పదాన్ని పౌలు గ్రీకులో వాడలేదు. *leitourgos* అనే పదం – యాజకులు చేసే సేవలాంటిది. "క్రైస్తవులు మానవ ప్రభుత్వం (13:1–7)" అనేదానిలో "సేవకులు" అనే పదం 13:6లో చర్చించబడింది. [9]మరల 16బిలో "యాజక ధర్మము చేయుచు" అనేది *hierourgeo* నుండి వచ్చింది (*hieros* ["పవిత్రమైన"] మరియు *ergon* ["పని"] (Vine, 411). [10]"Boasting" అతిశయం, *kauchesis* ("అతిశయించుట") [Ibid., 268]). ఈ పదాన్ని KJV మామూలుగా "glory" or "glorying" అని తర్జుమా చేస్తుంది.

[11]పౌలు అనేక అద్భుతాలు చేశాడు. ఉదాహరణకు, అపొస్తలుల కార్యములు 13:6–12; 14:3, 8–10; మరియు 19:11, 12 చూడు. [12]Vine, 682. [13]పౌలు పనికి అంతియొకయ ఆధారమైయుండగా "యెరూషలేమును" ఎందుకు ప్రస్తావించాడో కొందరు ఆశ్చర్యపడ్డారు. పౌలు తన పని యొక్క ఎల్లలను సూచించియుండవచ్చు. [14]ఇల్లూరికు అనేది సెర్బియా, Montenegro (యుగస్లేవియా) మరియు అల్బేనియా భాగాలైయుండవచ్చు. [15]మీ దేశములోని రెండు ప్రాంతాలను ఉపయోగించు. మొదటి దానిని దేశానికున్న ఒక భాగములోను మరొకదానిని దానిక ఎదురుగా ఉన్న దానితోను ఉపయోగించు. [16]ఈ దృశ్యం ప్రతి ప్రాంతంలో లేకపోవచ్చు. నీ ప్రాంతానికి అనుకూలంగా ఉపయోగించు. [17]"Aspired" అనేది *philotimoumai* నుండి వచ్చింది (*philos* ["ప్రేమ"] + *time* ["గౌరవం"]). అనేకమంది ఈ పదాన్ని "ambition" అని తర్జుమా చేశారు. "Aim" అని కూడా తర్జుమా చేయవచ్చు. … పౌలుకు ఒకే "ambition" ధ్యేయం ఉన్నట్టు అది సువార్త ప్రకటించడమైయుంది. (Vine, 21.) [18]"ఏ మనుష్యుడు వెళ్లని చోటికి వెళ్ళని అనే గగణ ప్రయాణానికి సంబంధించిన the *Star Trek* series అనే విజ్ఞాన కట్టు కథలను1966నుండి ప్రచూరిస్తున్నారు. [19]Reuel Lemmons, "111,400,000 people and One Preacher," *Firm Foundation* (3 July 1956): 426. [20]అపేక్షించు "longing" బలమైన గ్రీకు పదంనుండి వచ్చింది 1:11పై "సువార్త ప్రకటించుటకు సిద్ధముగా ఉన్నాను (1:8–15)" అనే పాఠములోని నోట్సును *రోమీయులకు, 1వ* పుస్తకంలో చూడు.

[21]John R. W. Stott, *The Message of Romans: God's Good News for the World,* The Bible Speaks Today series (Downers Grove, III.: Inter-Varsity Press, 1994), 385. [22]Walter Bauer, *A Greek-English Lexicon of the New Testament and Other Early Christian Literature,* 2d ed., rev. William F. Arndt and F. Wilbur Gingrich (Chicago: University of Chicago Press, 1957), 716. [23]"But now, I am going" అంటే, అతడు వెడలిపోవడం సమీపంగా ఉందని

సూచిస్తుంది. [24]గతంలో గుర్తించినట్టే, "contribution" *koinonia* నుండి వచ్చింది. ప్రభువు పనిని బలపరచడానికి డబ్బు యివ్వడం ఒక విధమైన *share* అయ్యుంటుంది. యొక్క ఆరంభ దినాల్లో క్రైస్తవులు యెరూషలేములో అసాధారణమైన దాతృత్వం, అక్కడి వారి ఆర్థిక సమస్యకు దారితీసియుంటుందని (అపొస్తలుల కార్యములు 2:44, 45) కొందరు రచయితలు నమ్ముతారు. యెరూషలేములోని ఆది క్రైస్తవులలో అనేకులు ఆ పట్టణంనుండి తోలివేయబడగా (అపొస్తలుల కార్యములు 8:1) ఆది క్రైస్తవుల చర్య అక్కడ ఉన్నవారి మీద ప్రభావమున్నట్టు చూడడం కష్టమైయుంటుంది. [26]Bruce Barton, David Veerman, and Neil Wilson, *Romans,* Life Application Bible Commentary (Wheaton, III.: Tyndale House Publishers, 1992), 283. [27]మాసిదోనియ, అకయ అనేవి గ్రీసుకు ఉత్తర దక్షిణ రాష్ట్రాలైయున్నాయి; మాసిదోనియలో ఫిలిప్పీ, థెస్సలొనీకయలున్నాయి; అకయలో కొరింథు ఉంది. [28]యెరూషలేమునకు పౌలు ఉపకార ద్రవ్యాన్ని కొనిపోయినప్పుడు, ఆసియానుండి యిద్దరు మనుష్యులు వెంటపోయారు. వారిలో ఒకడు ఎఫెసునుండి వచ్చాడు (అపొస్తలుల కార్యములు 21:29 చూడు). [29]తొలిగా యూదులకు వాగ్దానము చేయబడిన దీవెనలలో అన్యజనులు పాలుపొందునట్లు అవకాశము లభించిందని పౌలు సూచించాడు. యూదులు సువార్త నిరాకరించగా, సువార్త అన్యజనుల యొద్దకు కొనిపోబడింది. రోమా 11:17, 31పై నోట్సు చూడు. "అతిశయ కారణము లేదు (11:13–24)," మరియు "దేవునికి మహిమ కలుగును గాక (11:25–36)" *రోమీయులకు, 4వ* పుస్తకంలో కన్పిస్తుంది. [30]Douglas J. Moo, *Romans,* The NIV Application Commentary (Grand Rapids, Mich.: Zondervan Publishing House, 2000), 497.

[31]"అన్యజనులలోనుండి క్రైస్తవులైనవారి కానుక" వారి దయార్థమైనదియు ఔదార్య మైనదియునైన తత్వం యొక్క "ఫలమైయున్నట్టు" పౌలు చూచాడు. [32]నేను జీవించే చోట "seal the deal" అని అంటారు. [33]స్పెయిన్ వెళ్లాలనే పౌలు ప్రయత్నం సఫలమయ్యిందో లేదో తరువాత పాఠంలో చూద్దాం. [34]F. F. Bruce, *The Letter of Paul to the Romans,* The Tyndale New Testament Commentaries (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1985), 14. [35]Moo, 495. తర్షీషుకు బాగా ఎరిగిన reference యోనా 1:3. [36]William Barclay, *The Letter to the Romans,* rev. ed., The Daily Study Bible Series (Philadelphia: Westminster Press, 1975), 3. [37]Merrill C. Tenny, *New Testament Survey* (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1961), 308. [38]KJV మరియు NKJV ల్లో "క్రీస్తు సువార్త" అనియుంది. [39]"Fullness" *pleroma* నుండి మరల, *pleroma* అంటే "నిండు సంఖ్య" అనే భావాన్ని అది కలిగియుంది. " 'ఇశ్రాయేలీయులందరు రక్షింపబడుదురా'? (11:25, 26ఎ)" అనే పాఠంలో 1:125పై నోట్సు *రోమీయులకు, 4వ* పుస్తకంలో చూడు. [40]Stott, 379-81.